GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 301 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 05.05.2025 | పేజీలు :4

## ప్రధాని మోడీతో ఎయిర్ చీఫ్ మార్షనల్ ఏపీ సింగ్ భేటీ



**టిమీడియా, మే 4, న్యూఢిల్లీ :**
పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఆదివారం సమావేశ మయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ మీటింగ్ జరిగింది. నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠిని కలిసిన ఒక రోజు తర్వాత వీరి భేటీ జరగడం ప్రాధాన్యతను సంతరించుకొంది. అరేబియా సముద్రంలోని క్లిష్టమైన సముద్ర మార్గాలలో మొత్తం పరిస్థితిని త్రిపాఠి ప్రధానికి వివరించారు. కాగా, భారత్- పాక్ సరిహద్దులో ఉద్రిక్తతల నేపథ్యంలో త్రివిధ దళాలతో ప్రధానమంత్రి వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.

# కొండకు టెండర్

## ఖనిజాల కోసం కొనసాగుతున్న గాలింపు

- గ్రామసభ జరపకుండానే క్వారీయింగ్‌కు సన్నాహాలు
- పర్యావరణం, గిరిజనుల ఉపాధిపై ప్రభావం



**టిమీడియా, మే 4, విశాఖ బ్యూరో :**
మొన్న విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని కుసులవాడ.. నేడు అదే మండలంలోని ఇచ్చాపురం.. విషయం ఒక్కటే.. కొండలను తవ్వేసి ఖనిజాలను దోచుకోవడమే. అటవీ ప్రాంతాల పర్యావరణాన్ని దెబ్బ తీసే కుట్రలను పాలకులు ఆపడం లేదు. ఇక్కడ ఎలాంటి గ్రామ సభనూ జరపలేదు. గిరిజనుల అభిప్రాయం తీసుకోలేదు. ఆ కొండపై క్వార్ట్‌జైట్ ఖనిజాల తవ్వకాలతో రూ.కోట్లకు పడగలెత్తి గిరిజనం ఉపాధిని దెబ్బకొట్టే కుట్రలకు ఓ కంపెనీ తాజాగా టెండరు వేసింది. ప్రకృతి సంపదలైన కొండలు, వాటిపై పోడు చేసుకుని ఉపాధి పొందే ఆదివాసీల హక్కులూ ఇలా అన్నీ ఇక్కడ 'బుల్డోజ్' అయిపోతున్నాయి.ఆనందపురం గ్రామీణంపై కార్పొరేట్ల కళ్లు పడ్డాయి. ఇక్కడి కొండలను మైనింగ్ క్వారీయింగ్ కోసం అక్రమంగా అనుమతులు పొందడం కొనసాగుతోంది. అడ్డగోలుగా అనుమతులను మంజూరు చేయడంతో ఈ ప్రాంత గిరిజనం ఆవేశంతో అట్టుడికిపోతోంది. రాష్ట్రంలోని 'టిడిపి కూటమి' ప్రభుత్వం గిరిజన చట్టాలను పూర్తిగా గాలికొదిలేసింది. తాజాగా ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధిలోని ఇచ్చాపురం గ్రామంలో దెయ్యాలమెట్ట కొండపై ఇలాంటి కుట్రలకు ప్రభుత్వం తెర తీసింది. ప్రకృతి అందాలు, గలగల పారే సెలయేళ్లు, చుట్టూ కొండల నడుమగల ఇచ్చాపురం గిరిజన గ్రామం 55 గడపతో ఉంది. దీనికి సమీపంలోనే దెయ్యాలమెట్ట కొండతోపాటు కోతికొండ, మర్రిమెట్ట, ధారకొండ ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన వాగులు, పచ్చని చెట్లు, జీడి, మామిడి తోటలు, పత్తి పంటలతో అలరారుతున్నాయి. నాలుగువైపులా ఉన్న కొండలు ఇచ్చాపురానికి రక్షణ కవచమనే చెప్పాలి.

### సర్వే రాళ్లతో గిరిజనంలో ఆందోళన

గత నెల 29న విజయవాడ మైనింగ్ డిపార్టుమెంట్, సర్వే అధికారులు ముగ్గురు ఇచ్చాపురంలోని దెయ్యాలమెట్ట కొండ దగ్గరకు కార్లలో వచ్చి కొండపై కొన్నిచోట్ల సర్వే రాళ్లు పాతి, మార్కింగ్ చేసి వెళ్లారు. ఆ క్రమంలోనే కొండను క్వారీయింగ్ చేయబోతున్నట్లు ఆ ప్రాంతంలోని వారితో చెప్పారు. 'ప్రజాశక్తి' ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటన చేసి కొండను తవ్వేసే కుట్రలపై ఆరా తీసింది. అక్కడి గిరిజనుల్లో తీవ్ర ఆందోళన కనిపించింది. 'ప్రభుత్వాలు మమ్మల్ని బతకనివ్వవా?, కొండలను తీసేస్తారా?' అని ఆవేదన వెలిబుచ్చారు. ఇదే మండలంలోని చిన్నయ్యపాలెంలో సర్వే నెంబర్ 104లో క్వార్ట్‌జైట్, రఫ్ స్టోన్, గ్రావెల్ తవ్వకాల కోసం గతంలో ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంతో అడ్డుకున్న విషయం తెలిసిందే. తాజాగా అక్కడికి సమీప ప్రాంతంలో మరో కొండపై మైనింగ్ చర్యలు ప్రారంభమవడం ఇక్కడి వాసులను కలవరపరుస్తోంది.

### టెండరు వివరాలు.. తాజాగా ఏం జరుగుతోంది ?

ఇచ్చాపురం గిరిజన గ్రామ సమీపంలోనే దెయ్యాలమెట్ట కొండ సర్వే నెంబరు 37/పిలో సుమారు 400 ఎకరాల వరకూ అంతా కొండే. ఇక్కడ దాదాపు 15 ఎకరాల్లో 2022 సెప్టెంబర్ 13న రాష్ట్ర డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ డిపార్టుమెంట్ వద్ద ఇ-వేలంలో క్వార్ట్‌జైట్ నిక్షేపాల క్వారీయింగ్‌కు అనుమతులను పొందారు. అగ్నిసుముఖ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్లాన్ సమర్పించింది. కానీ, పర్యావరణ అనుమతులు తీసుకోలేదు. 20 ఏళ్ల పాటు ఈ లీజు ఉంటుందని రాష్ట్ర మైనింగ్ శాఖ పేర్కొంది. మైనింగ్ ప్లాన్‌ను లీజుదారుకు అనుమతి వచ్చిన 2022 నుంచి మూడేళ్లలోపు ఎపి పొల్యూషన్ బోర్డు నుంచి, అటవీశాఖ నుంచి పర్యావరణ అనుమ తులు తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అధికారిక బృందం ఇచ్చాపురం కొండకు విచ్చేసింది.

### ఎమ్మెల్యే గంటా మద్దతు!

రాష్ట్రంలో నెల్లూరు జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నాయకునికి సంబంధించిన వ్యక్తి ఈ కొండకు టెండరు వేశారు. స్థానిక (భీమిలి) ఎమ్మెల్యే గంటా ఆయనకు బంధువు కావడంతో గంటా, పిఆర్‌పి.నాయుడు, ఇంకొంతమంది ఇటీవల వచ్చి దెయ్యాలమెట్ట కొండను పరిశీలించి వెళ్లారు. దీనిని బట్టి ఇక్కడ మైనింగ్‌కు గంటా మద్దతు ఉన్నట్లు స్పష్టమవుతోందని ఈ ప్రాంతంలో చర్చ జరుగుతోంది. గిరిజనుల ప్రయోజనాలను కాదని మైనింగ్ టెండర్‌దారులకు అండగా నిలవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అడ్డుకుంటామంటున్న గిరిజనం

'కొండలపై పోడు ఒకపక్క, కొండల కింద ఉపాధి పనులు, జీడి మామిడి పంటలతో మరోపక్క ఉపాధి పొందుతున్న మా పొట్ట కొట్టాలని ప్రభుత్వ పెద్దలు ఎందుకు చూస్తున్నారు' అని గిరిజన మహిళ కొప్పుల పైడమ్మ, బొప్పన యువరాజ్ ప్రశ్నిస్తున్నారు. తమ గ్రామానికి రోడ్డు లేదని, గ్రామంలో లైట్లు వెలగవని, కానీ తమ సంపదల మీద మాత్రం పెద్దోళ్ల కళ్లు పడ్డాయని పేర్కొంటూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. 'మా కష్టం మాదే.. మా బతుకును, ఉపాధిని దెబ్బతీస్తే ఊరుకునేది లేదు. కొండపై చెయ్యి పడితే సహించేది లేదు. అంటూ ప్రభుత్వాన్ని ఇక్కడి గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

### తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి : సిపిఎం

దెయ్యాలమెట్టపై క్వార్ట్‌జైట్ మైనింగ్ తవ్వకాల అనుమతులను రద్దు ,చేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చాపురం గ్రామంలో అడ్డగోలు, అక్రమ మైనింగ్ విషయం తెలిసి అక్కడ పర్యటించారు. సిపిఎం అండగా ఉంటుందని గిరిజనానికి భరోసా కల్పించారు. కొండకోనల్లో నివసించే గిరిజన హక్కులను ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. అడ్డగోలుగా భూములు కొట్టేయడం దారుణమన్నారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులు నాగరాణి ఉన్నారు.విశాఖ బ్యూరో : మొన్న విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని కుసులవాడ.. నేడు అదే మండలంలోని ఇచ్చాపురం.. విషయం ఒక్కటే.. కొండలను తవ్వేసి ఖనిజాలను దోచుకోవడమే. అటవీ ప్రాంతాల పర్యావరణాన్ని దెబ్బ తీసే కుట్రలను పాలకులు ఆపడం లేదు. ఇక్కడ ఎలాంటి గ్రామ సభనూ జరపలేదు. గిరిజనుల అభిప్రాయం తీసుకోలేదు. ఆ కొండపై క్వార్ట్‌జైట్ ఖనిజాల తవ్వకాలతో రూ.కోట్లకు పడగలెత్తి గిరిజనం ఉపాధిని దెబ్బకొట్టే కుట్రలకు ఓ కంపెనీ తాజాగా టెండరు వేసింది. ప్రకృతి సంపదలైన కొండలు, వాటిపై పోడు చేసుకుని ఉపాధి పొందే ఆదివాసీల హక్కులూ ఇలా అన్నీ ఇక్కడ 'బుల్డోజ్' అయిపోతున్నాయి.ఆనందపురం గ్రామీణంపై కార్పొరేట్ల కళ్లు పడ్డాయి. ఇక్కడి కొండలను మైనింగ్ క్వారీయింగ్ కోసం అక్రమంగా అనుమతులు పొందడం కొనసాగుతోంది. అడ్డగోలుగా అనుమతులను మంజూరు చేయడంతో ఈ ప్రాంత గిరిజనం ఆవేశంతో అట్టుడికిపోతోంది. రాష్ట్రంలోని 'టిడిపి కూటమి' ప్రభుత్వం గిరిజన చట్టాలను పూర్తిగా గాలికొదిలేసింది. తాజాగా ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధిలోని ఇచ్చాపురం గ్రామంలో దెయ్యాలమెట్ట కొండపై ఇలాంటి కుట్రలకు ప్రభుత్వం తెర తీసింది. ప్రకృతి అందాలు, గలగల పారే సెలయేళ్లు, చుట్టూ కొండల నడుమగల ఇచ్చాపురం గిరిజన గ్రామం 55 గడపతో ఉంది. దీనికి సమీపంలోనే దెయ్యాలమెట్ట కొండతోపాటు కోతికొండ, మర్రిమెట్ట, ధారకొండ ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన వాగులు, పచ్చని చెట్లు, జీడి, మామిడి తోటలు, పత్తి పంటలతో అలరారుతున్నాయి. నాలుగువైపులా ఉన్న కొండలు ఇచ్చాపురానికి రక్షణ కవచమనే చెప్పాలి.

### కొండపై సర్వే రాళ్లతో గిరిజనంలో ఆందోళన

గత నెల 29న విజయవాడ మైనింగ్ డిపార్టుమెంట్, సర్వే అధికారులు ముగ్గురు ఇచ్చాపురంలోని దెయ్యాలమెట్ట కొండ దగ్గరకు కార్లలో వచ్చి కొండపై కొన్నిచోట్ల సర్వే రాళ్లు పాతి, మార్కింగ్ చేసి వెళ్లారు. ఆ క్రమంలోనే కొండను క్వారీయింగ్ చేయబోతున్నట్లు ఆ ప్రాంతంలోని వారితో చెప్పారు. 'ప్రజాశక్తి' ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటన చేసి కొండను తవ్వేసే కుట్రలపై ఆరా తీసింది. అక్కడి గిరిజనుల్లో తీవ్ర ఆందోళన కనిపించింది. 'ప్రభుత్వాలు మమ్మల్ని బతకనివ్వవా?, కొండలను తీసేస్తారా?' అని ఆవేదన వెలిబుచ్చారు. ఇదే మండలంలోని చిన్నయ్యపాలెంలో సర్వే నెంబర్ 104లో క్వార్ట్‌జైట్, రఫ్ స్టోన్, గ్రావెల్ తవ్వకాల కోసం గతంలో ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంతో అడ్డుకున్న విషయం తెలిసిందే. తాజాగా అక్కడికి సమీప ప్రాంతంలో మరో కొండపై మైనింగ్ చర్యలు ప్రారంభమవడం ఇక్కడి వాసులను కలవరపరుస్తోంది.

### టెండరు వివరాలు.. తాజాగా ఏం జరుగుతోంది ?

ఇచ్చాపురం గిరిజన గ్రామ సమీపంలోనే దెయ్యాలమెట్ట కొండ సర్వే నెంబరు 37/పిలో సుమారు 400 ఎకరాల వరకూ అంతా కొండే. ఇక్కడ దాదాపు 15 ఎకరాల్లో 2022 సెప్టెంబర్ 13న రాష్ట్ర డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ డిపార్టుమెంట్ వద్ద ఇ-వేలంలో క్వార్ట్‌జైట్ నిక్షేపాల క్వారీయింగ్‌కు అనుమతులను పొందారు. అగ్నిసుముఖ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్లాన్ సమర్పించింది. కానీ, పర్యావరణ అనుమతులు తీసుకోలేదు. 20 ఏళ్ల పాటు ఈ లీజు ఉంటుందని రాష్ట్ర మైనింగ్ శాఖ పేర్కొంది. మైనింగ్ ప్లాన్‌ను లీజుదారుకు అనుమతి వచ్చిన 2022 నుంచి మూడేళ్లలోపు ఎపి పొల్యూషన్ బోర్డు నుంచి, అటవీశాఖ నుంచి పర్యావరణ అనుమ తులు తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అధికారిక బృందం ఇచ్చాపురం కొండకు విచ్చేసింది.

### ఎమ్మెల్యే గంటా మద్దతు!

రాష్ట్రంలో నెల్లూరు జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నాయకునికి సంబంధించిన వ్యక్తి ఈ కొండకు టెండరు వేశారు. స్థానిక (భీమిలి) ఎమ్మెల్యే గంటా ఆయనకు బంధువు కావడంతో గంటా, పిఆర్‌పి.నాయుడు, ఇంకొంతమంది ఇటీవల వచ్చి దెయ్యాలమెట్ట కొండను పరిశీలించి వెళ్లారు. దీనిని బట్టి ఇక్కడ మైనింగ్‌కు గంటా మద్దతు ఉన్నట్లు స్పష్టమవుతోందని ఈ ప్రాంతంలో చర్చ జరుగుతోంది. గిరిజనుల ప్రయోజనాలను కాదని మైనింగ్ టెండర్‌దారులకు అండగా నిలవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


### అడ్డుకుంటామంటున్న గిరిజనం

'కొండలపై పోడు ఒకపక్క, కొండల కింద ఉపాధి పనులు, జీడి మామిడి పంటలతో మరోపక్క ఉపాధి పొందుతున్న మా పొట్ట కొట్టాలని ప్రభుత్వ పెద్దలు ఎందుకు చూస్తున్నారు' అని గిరిజన మహిళ కొప్పుల పైడమ్మ, బొప్పన యువరాజ్ ప్రశ్నిస్తున్నారు. తమ గ్రామానికి రోడ్డు లేదని, గ్రామంలో లైట్లు వెలగవని, కానీ తమ సంపదల మీద మాత్రం పెద్దోళ్ల కళ్లు పడ్డాయని పేర్కొంటూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. 'మా కష్టం మాదే.. మా బతుకును, ఉపాధిని దెబ్బతీస్తే ఊరుకునేది లేదు. కొండపై చెయ్యి పడితే సహించేది లేదు. అంటూ ప్రభుత్వాన్ని ఇక్కడి గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

### తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి : సిపిఎం

దెయ్యాలమెట్టపై క్వార్ట్‌జైట్ మైనింగ్ తవ్వకాల అనుమతులను రద్దు ,చేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చాపురం గ్రామంలో అడ్డగోలు, అక్రమ మైనింగ్ విషయం తెలిసి అక్కడ పర్యటించారు. సిపిఎం అండగా ఉంటు ందని గిరిజనానికి భరోసా కల్పిం చారు. కొండకోనల్లో నివసించే గిరిజన హక్కుల ను ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. అడ్డగోలుగా భూములు కొట్టేయడం దారుణ మన్నారు. ఆయ న వెంట పార్టీ మండల నాయకులు నాగరాణి ఉన్నారు.

## బాగ్‌లిహార్ డ్యామ్ గేట్లను దించేసిన భారత్



### పాక్‌కు నీటి సరఫరా నిలిపివేత

**టిమీడియా, మే4, ఢిల్లీ బ్యూరో :**
జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి భారత్ దిగ్బంధిస్తోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి దాయాది దేశానికి నీటి సరఫరాను నిలిపివేసింది. పొరుగు దేశాన్ని ఎండగట్టే చర్యల్లో ఇది రెండోదిగా చెప్పాలి. ఓ క్షిపణిని పరీక్షించిన నేపథ్యంలో ఆ విషయం బయటకు వచ్చింది.

### అవసరమైతే భారత్ కఠిన చర్యలు!

నీటి ప్రవాహాన్ని ఆపేందుకు బాగ్?లిహార్? డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు దించేశారు. దీంతో పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఇది స్వల్పకాల చర్యగా అక్కడి అధికారి ఒకరు ప్రముఖ మీడియాకు వెల్లడించారు. దీంతో అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందని చెప్పారు.

### ఎక్కువగా పంటపొలాలు!

బాగ్ లిహార్ డ్యామ్‌ను 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి నిమిత్తం చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాక్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేసింది.

### ఆ ప్రాంతంలో ఎమర్జెన్సీ!

ఆ తర్వాత 29 నాటికే ఈ డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు వెళుతున్న జలాలు నిలిచిపోయినట్లు ఉపగ్రహ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్‌లోని సియాల్ కోట్ వద్దకు వచ్చేసరికి చినాబ్ పూర్తిగా ఎండిపోయింది. పాక్‌లోని పంజాబ్‌లో పత్తి, వరి సాగుకు ఈ నీరు చాలా ముఖ్యం. గత వారం జీలం నది వరద ప్రవాహం పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భయపెట్టింది. అక్కడి ముజఫరాబాద్ సమీపంలో గత వారం జీలం నదిలో నీటి మట్టం ఒక్కసారిగా కొన్ని అడుగులు పెరిగిపోయింది. దీంతో స్థానిక అధికారులు హట్టియాన్ బాలా అనే ప్రాంతంలో ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది.

## ప్రజావాణిని పార్లమెంట్ లో వినిపిస్తున్నా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- సమస్యలపై లోక్ సభలో 60సార్లు ప్రస్తావించా
- జర్నలిస్టులకు అండగా ఉంటా




**టిమీడియా, మే 4, ఖమ్మం:**
ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై..జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని, మున్నేరు వరదల ప్రభావమప్పుడు కరుణగిరి, బొక్కల గడ్డ, జలగం నగర్, ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని, 50 సార్లకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

### దంసలాపురం అండర్ పాస్ కోసం కృషి..

జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లు, అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ఇటీవలే పొన్నెకల్లు నుంచి దంసలాపురం వరకు సర్వీస్ రోడ్డు, అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వివరించారు.

### కొత్తగూడెం ఎయిర్ పోర్టు అంశంపై కదలిక తెచ్చాం.

కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పార్లమెంటులో 377 నిబంధన కింద మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో 8సార్లు బేటి అయ్యి కదలిక తీసుకొచ్చానని అన్నారు. ఎయిర్పోర్ట్ అథారిటీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి.. 950 ఎకరాల సర్వే చేసిందని వివరించారు. పాలేరు నియోజకవర్గంలోని అత్యంత ఖరీదైన భూముల్లోంచి రైల్వే లైన్ వెళ్తే.. రైతులు తీవ్రంగా నష్టపోను డడంతో రైల్వే జీఎం, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలు మార్లు కలిసి ప్రత్యామ్నాయంగా పాపటపల్లి వెన్నారం, వయా మన్నెగూడెం మరిపెడ రైల్వే లైను సూచించినట్లు తెలిపారు.

### ఎకో టూరిజం పార్క్ కోసం సీఎం దృష్టికి

తల్లాడ రేంజ్ పరిధి కనక గిరి అడవుల్లో పులి గుండాల ఎకో టూరిజం పార్కు కోసం కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

### జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

తాను పోటీ చేసినప్పటి నుంచి... అఖండ విజయంలో, ఈరోజు వరకు ప్రజా సంబంధాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో.. మీడియా పాత్రికేయుల పాత్ర వినలేనిదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, రైల్వే రాయితీ పాసుల గురించి పత్రికేయులు వివరించగా.. కచ్చితంగా తన వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఖమ్మం నగరం, నియోజకవర్గ పరిధిలోని మీడియా పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లోయలో పడ్డ ఆర్మీ ట్రక్కు

### ముగ్గురు జవాన్ల మృతి



**టిమీడియా, మే 4, రాంబన్ :**
జమ్ము కశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో సైనిక వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ దుర్ఘటనలో వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన సైనికులను అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. ఆర్మీ వాహనం పడిన లోయ ఏకంగా 700 అడుగుల లోతు ఉండటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాద స్థలిలో సైనికుల మృతదేహాలతో పాటు వారికి సంబంధించిన కొన్ని వస్తువులు కొన్ని పత్రాలు దొరికినట్లు సమాచారం. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సైనిక వాహన శ్రేణిలో ఆ వాహనం ఒక భాగమని సైనిక వర్గాలు తెలిపాయి. బ్యాటరీ చష్మా ప్రాంతంలో వాహనం లోయలో పడింది. వెంటనే అక్కడకు చేరుకున్న సైన్యం, జమ్ముకశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి.కాన్వాయ్‌లో భాగమైన ఆర్మీ వాహన డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగింది. వాహనంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. దురదృష్టవశాత్తు వారు ముగ్గురూ మరణించారు. పోలీసు బృందం, ఆర్మీ, సి ఆర్ పి ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు నిర్వహించాయి. మృతదేహాలను వెలికితీసి పైకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం. ఘటనాస్థలానికి వెళ్లగా అక్కడ ఒక నట్‌బోల్ట్ కనిపించింది. అది బహుశా స్టీరింగ్ వీల్స్ నుంచి వచ్చి ఉండవచ్చు. కాబట్టి ఆ నట్‌బోల్ట్ కారణంగా డ్రైవర్ స్టీరింగ్ వీల్స్‌పై నియంత్రణ కోల్పోయాడని భావిస్తున్నాం. అదే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా తెలుస్తోంది. దర్యాప్తు తర్వాతే విషయాలు స్పష్టంగా తెలుస్తాయి" అని ఎస్ఎస్పీ రమ్బాన్ కుల్బీర్ సింగ్ తెలిపారు.

## హైకోర్టు జడ్జి గిరిజాప్రియదర్శిని మృతి



**టిమీడియా, మే 4, హైదరాబాద్:**
తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజాప్రియదర్శిని మృతిచెందారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి ఆదివారం తుదిశ్వాస విడిచారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మహా ప్రస్థానంలో అంత్యక్రియలు జరుగనున్నాయి. 2022 మార్చిలో ఆమె తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె మృతిపట్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు.

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ



**టిమీడియా, మే 4, కోదాడ:**
వడ్డెర కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులకు పెద్ద పీట వేయబోతున్నామని అన్నారు.ఆదివారంకోదాడ పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... దేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణనను తెలంగాణ పూర్తి చేసిందని అన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందిని చెప్పారు.తెలంగాణలో చేసిన బీసీ గణనను కేంద్రం అవలంబిస్తుందని అన్నారు. బీసీ చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే, జనాభాకు అనుగుణంగా బీసీలకు న్యాయం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.అలాగే కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెడ్లకుంట, శాంతినగర్, పాలేరు-మోతె ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులపై సమీక్షించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని ఎన్ఎస్పీ కాల్వలపై కూడాఅధికారులతో మాట్లాడారు. అధికారుల పని తీరుపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు

# గాలివాన బీభత్సం

- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ఊడిపడిన రేకులు



**టిమీడియా, మే 4, హైదరాబాద్ బ్యూరో:**
హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గాలివాన బీభత్సానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్?లో రేకులు ఊడిపడ్డాయి. దక్షిణ భాగం వైపు కొత్తగా నిర్మించిన ప్రధాన ముఖద్వారం వద్ద రూఫింగ్? షీట్లు కింద పడిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల ప్రధాన ముఖ ద్వారం పైకప్పు భాగాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రైల్వే పోలీసులు, స్టేషన్? సిబ్బంది ప్రయాణికులను అప్రమత్తం చేశారు. అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

**కుప్పకూలిన సెంట్రింగ్** సికింద్రాబాద్?లో సాయంత్రం కురిసిన అకాల వర్షానికి భవన నిర్మాణానికి అమర్చిన సెంట్రింగ్? కుప్పకూలింది. బౌద్ధనగర్?లో ఓయూ ఆర్ట్స్ కళాశాల దారిలో నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించిన సెంట్రింగ్? గాలివానకు ఒక్కసారిగా రహదారికి అడ్డంగా కూలికూలింది. దీంతో అక్కడున్న కరెంట్,ఇంటర్ నెట్ తీగలు తెగిపోయాయి. సెంట్రింగ్ కట్టెలు, ఇనుప పైపులు ఎదురుగా ఉన్న రెండు భవనాలపై పడటంతో స్వల్పంగా దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. భీకరంగా వీచిన ఈదురు గాలుల మూలంగా సెంట్రింగ్ ఒక్కసారిగా కింద పడటంతో భయందోళనకు గురైనట్లు స్థానికులు తెలిపారు.
అదృష్టవశాత్తు సెంట్రింగ్? కూలే సమయానికి ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ప్రమాదం జరిగినచోట చెట్లు ఉండటంతో సెంట్రింగ్ కట్టెలు వాటిపై వాలి పోవడంతో ప్రాణనష్టం తప్పిందని స్థానికులు చెప్పారు. రోడ్డుకు అడ్డంగా సెంట్రింగ్ పడిపోవడంతో ఈ దారి వెంట వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ శాఖ, ట్రాఫిక్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీ వాహనంతో రోడ్డుకు అడ్డంగా పడిన సెంట్రింగ్?ను తొలగించే పనులు ప్రారంభించారు. పద్మారావునగర్?లో రోడ్డుకు అడ్డంగా చెట్టు కొమ్మలు పడిపోవడంతో వాహన దారులు ఇబ్బంది పడ్డారు. కాసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కాగా వాన చినుకులు పడటం ప్రారంభం కాగానే చాలా ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే ఇలా పరిస్థితి ఉంటే వర్షకాలంలో తమ పరిస్థితి ఏంటి అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# భారత మిలిటరీ సమాచారం పాక్‌కు లీక్

- ఇద్దరు ఇంటి దొంగలు అరెస్ట్

**టిమీడియా, మే 4, అమృత్‌సర్ :**
భారత ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, వైమానిక స్థావరాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారం, ఫొటోలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఇద్దరు వ్యక్తులను పంజాబ్‌లోని అమృత్‌సర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిని పాలక్ షేర్ మసిహ్, సూరజ్ మసిహ్‌లుగా గుర్తించారు. వీరు పాక్‌లోని ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు సమాచారం ప్రకారం హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ పిట్టు అలియాస్ హ్యాపీ సూచనల మేరకు వీరు పని చేస్తున్నట్లు తేలింది. ప్రస్తుతం హర్‌ప్రీత్ సింగ్ అమృత్‌సర్ జైల్లో ఉన్నాడు. వీరి వద్ద అత్యంత సున్నితమైన విజువల్స్‌తోపాటు, డేటా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అధికార రహస్యాల చట్టం కింద వీరిపై కేసులు పెట్టారు. దర్యాప్తు ముందుకు సాగే కొద్దీ మరిన్ని విషయాలు బయటపడవచ్చని, ఇంకొన్ని అరెస్టులు ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. సమాచారం, ఫొటోలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన తర్వాత అమృత్‌సర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్-ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడారు. "దేశ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి భగవంత్ మాన్, డీజీపీ గౌరవ్ యాదవ్ కఠినమైన సూచనలు ఇచ్చారు. సున్నితమైన సంస్థల గురించి ఇద్దరు వ్యక్తులు పాకిస్తాన్ నిఘా అధికారులకు సమాచారాన్ని పంచుకుంటున్నారని మాకు సమాచారం అందింది.



దీంతో ఇద్దరిని అరెస్ట్ చేశాం. వారి ఫోన్స్?లో పలు ఫొటోలను కనుగొన్నాం. సమాచారాన్ని పంచుకున్న పాకిస్థాన్? నిఘా సంస్థల ఫోన్ నంబర్లను స్వాధీనం చేసుకున్నాం. ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. తదుపరి దర్యాప్తు జరుగుతోంది" అని తెలిపారు. అయితే ఇటీవల సైన్యానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నారనే ఆరోపణలపై రాజస్థాన్ పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. 2013లో నిందితుడు దాయాది దేశానికి వెళ్లి శిక్షణ పొందాడని దర్యాప్తులో గుర్తించారు. అతడికి పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్నాయని పోలీసులు తెలిపారు. సెల్‌ఫోన్ ద్వారా సైన్యానికి సంబంధించిన కదలికలను ఐఎస్ఐ ఏజెంట్లకు చేరవేశాడని వెల్లడించారు. జైసల్మర్ జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న మోహన్‌గఢ్‌లో నిందితుడు పఠాన్ ఖాన్ నివాసమున్నాడని ఇంటెలిజెన్స్ డీజీపీ సంజయ్ అగర్వాల్ తెలిపారు.



# ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

**టిమీడియా, మే 4, ఒంగోలు :**
ఆదివారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై ఒంగోలు బైపాస్ లో ముందు వెళ్తున్న ఓ లారీ టైర్ కి పంచర్ పడడంతో.. డ్రైవర్ లారీని రోడ్డుపైనే ఆపాడు. అయితే దాని వెనుకనే వస్తున్న కోడిగుడ్ల లోడు లారీ ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కోడిగుడ్ల లారీ లో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఆ లారీ వెనుకనే వచ్చి అక్కడ ఆగి ఉన్న ఇన్నోవా కారును దాని వెనక నుంచి వచ్చిన మరో లారీ ఢీ కొట్టింది. దీంతో ఇన్నోవా కారులో ఉన్న గుంటూరు పెదకాకానికి చెందిన పావని (35), కౌశిక్ (15)లు అక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. జిల్లా ఎస్పీఆర్ దామోదర్, ఎస్పీ నాగేశ్వరావు ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. రెండు కిలోమీటర్ల మేర ఆగిపోయిన ట్రాఫిక్ ని క్లియర్ చేసేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కాగా, మృతులలో నెల్లూరు నగరానికి చెందిన లారీ డ్రైవర్ రమణయ్య (60), నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడుకు చెందిన ఆర్ బాబు (45), నాగేంద్ర (25), గుంటూరు జిల్లా పెదకాకాని మండలం చెందిన టీ పావని (35), చంద్ర కౌశిక్ (14) ఉన్నారు.

## పాక్ మహిళను వివాహం చేసుకున్న కానిస్టేబుల్ డిస్మిస్

**టిమీడియా, మే 4, న్యూఢిల్లీ :**



పాకిస్తాన్ మహిళ మినాల్ ఖాన్ ను పెళ్లి చేసుకున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కానిస్టేబుల్ మునీర్ అహ్మద్‌ని ఉద్యోగం నుంచి తొలగించించారు. 41వ బెటాలియన్‌కి చెందని మునీర్ పాక్ మహిళను పెళ్లి చేసుకున్న విషయాన్ని దాచిపెట్టడంతో పాటు ఆమె వీసా గడువు ముగిసినప్పటికీ ఆమెకు ఆశ్రయం కల్పించినందుకు సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్లు సీఆర్‌పీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. అతడి చర్యలు%ఌ% సర్వీస్ రూల్స్‌ని ఉల్లంఘించడంతో పాటు జాతీయ భద్రతకు హానికరమని సీఆర్‌పీఎఫ్ తెలిపింది. జమ్మూలోని ఘరోటా ప్రాంతానికి చెందిన అహ్మద్, ఏప్రిల్ 2017లో సి ఆర్ పిఎఫ్ లో చేరాడు. అయితే, సర్వీస్ నుండి తొలగించబడిన కొన్ని గంటల తర్వాత మునీర్ అహ్మద్ మాట్లాడుతూ%ఌ% గత సంవత్సరం సిఆర్పిఎఫ్ ప్రధాన కార్యాలయం నుండి అనుమతి పొందిన దాదాపు ఒక నెల తర్వాత తాను వివాహం చేసుకున్నానని చెప్పాడు. తన తొలగింపును కోర్టులో సవాలు చేస్తానని, నాకు న్యాయం జరుగుతుందని ఖచ్చితంగా అనుకుంటున్నానని, నా తొలగింపు గురించి నాకు మొదట మీడియా నివేదికల ద్వారా తెలిసింది. ఆ తర్వాత సి ఆర్ పిఎఫ్ నుండి తొలగించినట్లు తెలియజేస్తూ ఒక లేఖ వచ్చింది. ఇది నాకు, నా కుటుంబానికి షాక్ ఇచ్చింది' అని మీడియాకు తెలిపారు.

## తుఫానుని తలపించేలా గాలివర్షం

**టిమీడియా, మే 4, గణపవరం :**



ఆదివారం తుఫానుని తలపించిన గాలివర్షం వలన గణపవరం మండలంలో విద్యుత్ అంతారయం కలిగింది. ఇప్పటీకే ధాన్యం మసూళ్ళు పనులలో ఉన్నరైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాడానికి వీలుగాక కళ్ళాలలో ఉన్నధాన్యాన్ని మిల్లులకు తరలించే పనులలో ఉన్నారు. ఈలోపే.. ఆదివారం కురిసిన వర్షానికి పండించిన ధాన్యం తడవకుండా చేయటం కోసం రైతులు తమ పోలాలకు పరుగులు తీశారు. కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచానా వేయటానికి మండల అధికారులు సర్వేచేయటానికి గ్రామాలకు హడావిడి గా వెళ్ళారు. గణపవరం బస్టాండ్ లో రేకులు షెడ్డు రేకులు ఎగిరిపడ్డాయి. ఈ సంఘటనలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగక పోవటం తో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధాన్యంఅమ్ముకోనే రోజులలో ఆకాల వర్షం వలన రైతులు పరిస్థతి ఆందోళనగా మారింది. ఆరు గాలం పండించిన ధాన్యం వర్షం వలన తడిసిన ధాన్యం అసలు కొనరని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దమ్మ తల్లి కడప పూజ




**టీ మీడియా,మే 4, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం లో ఆదివారం ఉదయం 6.55 నిమిషములకు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి గుడి నిర్మాణంలో భాగంగా కడప ముహూర్తం చేయడం జరిగింది. ఇట్టి నిర్మాణంలో భాగంగా పెద్దమ్మ తల్లి పునర్నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో కడప పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ దేవాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, ఆత్మకూరు టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శీను, సీనియర్ నాయకులు రహమత్, అక్షర స్కూల్ అధినేత నాగేష్, గ్రామ పెద్దలు రమాకాంత్, జిందే శ్రీనివాసులు, మణి వర్ధన్ రెడ్డి,కోట్ల వెంకటేష్, మాల రఘు, వాటర్ ప్లాంట్ బాలకృష్ణ, ఆనంద్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో నాయకులు

**టీ మీడియా,మే 5,నర్వ :**



నారాయణపేట జిల్లాలోని శిశుమందిర్ మందిర్ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డీకే అరుణమ్మ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంషలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి , అనంతరం రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేసారు. కార్యక్రమంలో పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు,మండల అధ్యక్షులు,జిల్లా రాష్ట్ర నాయకులూ పాల్గొని జేజమ్మకు పుట్టిన రోజు శు భాకాంషలు తెలిపి, రక్త దానం చేసారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

**టీ మీడియా మే 4 దేవరకద్ర:**
ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం భారీ విజయవంతం అయింది. ఈ క్యాంపులో 398 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రికార్డ్ స్థాయి లో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా మెగా మెడికల్ హెల్త్ క్యాంపుకు విశేష ఆదరణ లభించింది, ఇట్టి క్యాంపులో 1174 మంది పాల్గొన్నారు, ఇందులో కార్డియాక్, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్ తదితర వివిధ టెస్టులు చేయించుకోవడంతో పాటు ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన మరియు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేసిన దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు.

# విజయవాడలో గాలివాన బీభత్సం

- విరిగిపడిన చెట్లుకూలిన హెూర్డింగులు
- వాయువేగంతో స్పందించిన కలెక్టర్



**టిమీడియా, మే 4, విజయవాడ :**
ప్రతిరోజు ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరయ్యే నగరవాసులు ఆదివారం ఉదయం ఒక ఆహ్లాద వాతావరణం అనుభవించారు. ఈ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. క్షణాల్లో చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. చల్లనిగాలులు ఉన్నట్టుండి ఈదురుగాలులుగా మారాయి. ఈ గాలుల దెబ్బకు పెద్ద పెద్ద వృక్షాలు నేలకూలాయి. వాణిజ్య ప్రచారం కోసం రోడ్లు పక్కన ఏర్పాటు చేసిన హెూర్డింగులు రోడ్లపై కుప్పకూలాయి. ఇవన్నీ గాలివాన వచ్చిన సమయంలో సాధారణంగా జరుగుతాయి. కానీ ఈ ఆదివారం లక్షలాదిమంది నీట్ అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సిన సమయంలో జరగడంతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ నీట్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరేందుకు రవాణా సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాయు వేగంతో స్పందించారు. పాలీ క్లినిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ జంక్షన్, హనుమాన్ పేట తదితర ప్రాంతాలకు ఈదురుగాలులు ప్రారంభమైన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, కార్పొరేషన్ సిబ్బందిని వెంట తీసుకుని క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారు. ఎక్కడెక్కడ చెట్లు కూలాయో.. హెూర్డింగులు విరిగిపడ్డాయో క్షణాల్లో సమాచారం సేకరించారు. నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాలలో మోటార్లతో నీటిని వెంటనే తోడించారు. నగరంలో నీట్ పరీక్ష కేంద్రాలకు వెళ్లే ప్రతి మార్గాన్ని రవాణా వాహనాలకు ఇబ్బంది లేకుండా తక్షణం చక్కదిద్దారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా నీటి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు అనే విషయం దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి నిర్ణీత వ్యవధిలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పరిస్థితులు చక్కదిద్దారు. జిల్లా యంత్రాంగం మొత్తాన్ని అప్పటికప్పుడు సమన్వయం చేశారు. సాధారణ సందర్భాల్లో కంటే విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినప్పుడు జిల్లా యంత్రాంగం ఎంత వేగంగా స్పందిస్తుందో కలెక్టర్ క్షేత్రస్థాయిలో చేసి చూపించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈరోజ ఉదయం అరగంటలో 147 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిందని తెలిపారు . ఈ రోజు రేపు వాతావరణ లో మార్పులు ఉంటాయని ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేశామన్నారు . ప్రజలు తగు జాగ్రత్తల తో అప్రమత్తంగా ఉండాలని, ఈదురు గాలులకు చెట్లు కూలిపోయే అవకాశం ఉందని చెట్ల కింద వాహనాలు నిలపకుండా భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. వర్షాలు పడే సమయంలో తప్పని సరైతేనే బయటకు రావాలని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే కలెక్టరేట్లో ప్రజల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.
ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా 9154970454 నంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా రానున్న రెండు రోజుల్లో ఇటువంటి గాలి.. వాన వాతావరణం ఉంటుందన్నారు. ఏదైనా పనిమీద బయటకు వెళ్లిన పౌరులు గాలి వాన వాతావరణం కనిపిస్తే ఎక్కడ ఉన్నవారు అక్కడే ఆగిపోవాలన్నారు. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పౌరులు నిర్లక్ష్య ధోరణి తో ఇబ్బందులు గురికావద్దని సూచించారు. జిల్లా ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా కలెక్టర్ కార్యాలయం తక్షణం స్పందిస్తుందని ఇరవై నాలుగు గంటలు కంట్రోల్ రూమ్ లో అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా, మే 4, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండలంలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆదివారం, మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 16 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 31 మందికి 12,30,000 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు. మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. రాష్ట్రంలో అతిత్వరలో రాజీవ్ యువవికాసం ద్వారా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి పేదవాడు సొంతింటి కల నిజం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇటువంటి అవకతవకలకు వీలు లేకుండా పకడ్బందీగా అర్హుల ఎంపిక జరుగుతుందని, ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే ఖదీర్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి,యువజన నాయకులు గొల్లపల్లి నరేష్, అశ్వాపురం తహసిల్దార్ బి స్వర్ణ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడికి ఎమ్మెల్యే జారే పరిష్కారం

**టిమీడియా, మే 4, అశ్వారావుపేట:**



మండలంలోని రెడ్డిగూడెం పంచాయతీలో కొంత కాలంగా నెలకొన్న తాగునీటి ఇబ్బందులు తొలగి పోయాయి. తాగునీటి సరఫరా చేసే బోరు బావి మోటార్ మరమ్మత్తులకు గురి కావడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా మని, నీటి కష్టాలు తీర్చాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉమ్మల లచ్చి రెడ్డి,గ్రామ శాఖ అద్యక్షులు చిప్పల కొమ్మిరెడ్డిలు ఇటీవల ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కలిసి విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మోటార్ ఇప్పించి, సమస్య పరిష్కరించారు. ఈ మోటార్ ను ఆదివారం గ్రామస్తులు బోరు బావిలో అమర్చారు. తమకు తాగునీటి కష్టాలు తొలగించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల కాంతారావు, ఉమ్మల జాపిన్ రెడ్డి, ఉమ్మల ధాసిరెడ్డి, ఉమ్మల వెంకటరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈత సరదా విషాదంగా మారకూడా చూసుకోవాలి

- చిన్నచిన్న నిర్లక్ష్యాలు ప్రాణ నష్టానికి దారితీయవచ్చు
- ఈత నేర్చుకునే వారు పెద్దల సమక్షంలో నేర్చుకోవాలి
- తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలి





**టీ మీడియా, మే 4, వనపర్తి బ్యూరో :**
వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు, సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు, స్విమ్మింగ్ పూల్ కు వెళుతుంటారు. ఈత సరదా విషాదం కాకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈత సరదా విషాదంగా మారకూడదని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు, కాలువల వద్దకు, కుంటలు వద్దకు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఈ వేసవికాలంలో జిల్లాలో ఈత కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో అవగాహన కల్పించే విధంగా, ఈతకు వెళ్ళినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా

**పోలీసుశాఖ ప్రజలకు అవగాహన కల్పించాలి .**

పాఠశాలలు ముగియడంతో చిన్నారులు సేద తీరుతున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ తమకి ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని నేర్చుకుంటున్నారు. దీంతో ఆయా శిక్షణ కేంద్రాల్లో సందడి నెలకొంది. కొందరు చిన్నారులు తెల్లవారుజాము నుంచే క్రికెట్ బ్యాట్లు, బాల్స్ పట్టుకొని మైదానాల్లో ఆటలాడుతున్నారు. మరొకొందరు సరదాగా ఈత నేర్చుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. అదివారం హనుమాన్ స్విమ్మింగ్ పూల్ లో ఈత నేర్చుకుంటున్న చిన్నారులు. ఒకప్పుడు ఈత నేర్చుకోవడం ప్రతి ఒక్కరూ తప్పనిసరి అని భావించేవారు. అప్పట్లో ప్రతి గ్రామంలో వ్యవసాయ బావులుండేవి. పెద్దల పర్యవేక్షణలో ఈత నేర్చుకునేవారు. కాలక్రమేణా వ్యవసాయ బావులు కనుమరుగ య్యాయి. నేటి బాలలకు ఈత అంటేనే తెలియని పరిస్థితి, కేవలం ఒలింపిక్స్ వంటీ క్రీడలను చూసి స్విమ్మింగ్ అంటే ఉంటుందని చిన్నారులు తెలుసుకుంటున్నారు. ఈత నేర్చుకోవాలని ఆసక్తి చూపుతున్నారు. పెద్దలకు, చిన్నారుల ఆసక్తి మేరకు ఉమ్మడి మహబూబ్నగర్ వనపర్తి జిల్లాలోని ముఖ్య పట్టణాలలో ఈత కొలనులు ఏర్పాటయ్యాయి. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడవచ్చు అని చాలామంది పిల్లలు ఈత నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారు. వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉండటం, మరో వైపు వేసవి తాపం తట్టు కోవడానికి ఈత ఉపయోగకరంగా ఉండటం వంటి కారణాలతో అందరూ ఎండాకాలంలోనే ఈత నేర్చుకుంటున్నారు. సంఖ్య బాగా పెరిగింది. వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు ఈత కొలనులు ఏర్పాటయ్యాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈత నేర్చుకోవడానికి వచ్చే పిల్లల వెంట కచ్చితంగా పెద్దవారు ఉండాలన్న నిబంధన నిర్వాహకులు ఏర్పాటు చేశారు . ఈత కొలను ముగ్గురు నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. చిన్నారులకు రబ్బరు ట్యూబులు, కంటి అద్దాలు, అందుబాటులో ఉంచారు.

# భవిష్యత్ తరాలకోసం చరిత్రను రికార్డు చేయాలి

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, మే 4, వనపర్తి బ్యూరో :**
భవిష్యత్ తరాల కోసం చరిత్రను పుస్తక రూపంలో రికార్డు చేయాలనీ సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తిలో ఏర్పాటు చేసిన జ్ఞాన దర్శిని ఎల్లూరు గ్రామ చరిత్ర పుస్తక పరిచయ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఏ దేశమైన ఏ ప్రాంతమైన తమ పూర్వ చరిత్రను విస్మరిస్తే అంతకన్నా లోపం మరొకటుండదని ఆయన వివరించారు. ఎల్లూరు కొల్లాపురం సంస్థానానికి కొంతకాలం పాటు రాజధానిగా ఉన్నదని గుర్తు చేశారు. చారిత్రకంగా చోళుల కాకతీయుల కాలానికి సంబంధించిన ఆనవాళు ళ అక్కడ ఉన్నాయని శంకర్ గౌడ్ చెప్పారు. ఎల్లూరులో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసి డెబ్బై సంవత్సరాలు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ జ్ఞాన దర్శిని సంచికను ప్రచురించడం



అభినందనీయం అని పేర్కొన్నారు. గ్రంథ రచనకు కృషి చేసిన కంటే నిరంజనయ్యను ప్రతినిధులు శాలువ పూలమాలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ వేత్తలు జనజ్వాల ఓంకార్ బైరోజు చంద్ర శేఖర్,డా. శ్యాం సుందర్, బండారు శ్రీనివాస్ రాజారాం ప్రకాష్ సి. కిరణ్ కుమార్ గంధం నాగరాజు డి. కృష్ణయ్య ఆనంద్ దాసరి కృష్ణ మోజర్ల కృష్ణ పావనం చంద్ర శేఖర్ సురేందర్ రంగస్వామి వహీద్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**టాప్ ర్యాంకర్లును సన్మానం**

మణిగిల్ల గ్రామమునకు చెందిన ప్రభుత్వ కళాశాల, గ్రామ ఉన్నత పాఠశాల మణిగిల్ల గ్రామ టాప్ ర్యాంకర్లు ఇంటర్ పరీక్ష ఫలితాలలో హేమలత తండ్రి విజయ్ కుమార్ 957/1000, అక్షయ తండ్రి రాములు, 953/1000, మొన్న జరిగిన పదో తరగతి ఫలితాలలో 492/600 మార్కులు సాధించినా లోకేష్ తండ్రి బీసన్నా ముగురు విద్యార్థులను విజయం సాధించిందిన సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్ విద్యార్థుల ఇంటికి వెళ్లి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలుసా శంకర్ గౌడ్ మట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత మైన చదువులు చదువుకొని మంచి ర్యాంకు తెచ్చుకుని కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక సభ్యులు బైరోజు చంద్రశేఖర్, శ్యాంసుందర్, రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నక్సల్స్‌తో మాటల్లేవ్, మాట్లాడుకోడాల్లేవ్

## కేంద్రమంత్రి బండి సంజయ్



**టిమీడియా, మే4, కరీంనగర్** : కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదని ఆయన స్పష్టంగా చెప్పారు. తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవని, మావోయిస్టులతో ఇక మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్ అని అన్నారు. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్సేనని, మావోయిస్టులు పలు పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారని పేర్కొన్నారు. మావోయిస్టులపై నిషేధం విధించింది కాంగ్రెస్సే. నక్సల్స్ పలు పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. ఇన్‌ఫార్మర్ల నెపంతో గిరిజనులను అన్యాయంగా చంపారు. ఎన్నో గిరిజనుల కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. పాస్‌పోర్ట్ లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం" -కేంద్రమంత్రి బండి సంజయ్ అన్యాయంగా ఇన్‌ఫార్మర్ల పేరుతో గిరిజనులను అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారని, ఎన్నో గిరిజనుల కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారని బండి సంజయ్ ఆక్షేపించారు. తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదని అన్నారు. పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి వారి స్వస్థలానికి పంపిస్తున్నామన్నారు. రోహింగ్యాలపై తమ వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ చెప్పాలని బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు.

# ఆ పెద్ద మనిషి ఎలా మర్చిపోయాడో తెలియదు

## మాజీ సీఎం కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు



**టిమీడియా, మే 4, హైదరాబాద్ బ్యూరో:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. ఇందులో ఎక్కువ రోజులు ఆ ఎన్నికలు.. ఈ ఎన్నికలు అంటూ కోడ్‌లకే ఎక్కువ రోజులు పోయాయి. మిగిలిన కొన్ని రోజుల్లోనే తాము ప్రకటించిన అన్ని హామీలు అమలు చేసి రాష్ట్రంలోని ప్రతీ గడపకు అందించామని అన్నారు. తాజాగా తీసుకొచ్చిన సన్నబియ్యం పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గతంలో ఇచ్చిన దొడ్డుబియ్యం ప్రజలకు అందలేదని.. ఎక్కువశాతం పక్కదారి పట్టాయని అన్నారు. తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్ అని ఓ పెద్ద మనిషి మాట్లాడుతున్నారు. అసలు తెలంగాణ వచ్చిందే కాంగ్రెస్ వల్ల అని అన్నారు. ఆ విషయాన్ని ఆ పెద్ద మనిషి ఎలా మర్చిపోయాడో తెలియట్లేదని కేసీఆర్‌పై పరోక్షంగా విమర్శలు చేశారు. ప్రజలు పదేళ్ళ అధికారం ఇస్తే.. రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పైగా కాంగ్రెస్‌పై నిందలు వేశారని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో పడుకొని రూ.లక్షల కోట్లు దోచుకున్నారు. 10 ఏళ్ల పాలనలో కాళేశ్వరం కట్టారు.. కూలిపోయిందని మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# 'యుద్ధమే జరిగితే



## 7 రోజుల్లో పాకిస్థాన్ ఖేల్‌ఖతం

**టి మీడియా, మే4, ఢిల్లీ బ్యూరో :** సగానికి పైగా పనిచేయని ఆయుధ సామాగ్రి, రిపేర్‌లో ఉన్న యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, సరిపడా లేని శతఘ్ని గుండ్లు, ఐదు రోజులకు మించి లేని ఇంధనం, చేతిలో లేని విదేశీ మారక ద్రవ్యం ఇది పాకిస్థాన్ పరిస్థితి. తమ వద్ద అణ్వాస్త్రాలు ఉన్నాయని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నా నిజానికి భారత సైన్యం ముందు నిలబడే దమ్ము కానీ, సత్తా కానీ పాక్‌కు లేదని విషయం వారి సైనిక శక్తిని చూస్తే అర్థమవుతుంది. ఒకవేళ యుద్ధం మొదలైతే కేవలం ఏడు రోజుల్లోనే పాక్ ఖేల్‌ఖతం అవుతుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడిదే అక్కడి సైనిక ఉన్నతాధికారుల్లో గుబులు పుట్టిస్తోంది. భారత్‌తో పోరాడే సత్తా తమ వద్ద లేదని పాక్ సైన్యాధిపతి ఆసిం మునీర్‌కు ఇప్పటికే ఆ దేశ నౌకదళం, ఎయిర్ చీఫ్‌లు చెప్పినట్లు తెలుస్తోంది.

### 7 రోజుల్లోనే పాక్ ఫినిష్?!

సింధూ జలాల్లో భారతీయుల రక్తం ఏరులై పారుతుందని, సింధూ జలాలపై భారత్ నిర్మించే ఎలాంటి నిర్మాణాన్నైనా ధ్వంసం చేస్తామని పాకిస్థాన్ బీరాలు పలుకుతోంది. అక్కడి నేతలు యుద్ధోన్మాద వ్యాఖ్యలతో భారత్‌ను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో భారత్ సైన్యానికి పూర్తిగా స్వేచ్ఛనిస్తూ ప్రధాని మోదీ చేసిన ప్రకటనతో పాక్‌లో ఆందోళనలు పెరిగాయి. అప్పటి వరకు వట్టి ప్రగల్భాలు పలికిన పాక్ నేతల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఏ సమయంలో భారత్ దాడి చేస్తుందో అని బిక్కు బిక్కు మంటున్నారు. పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా భారత్‌తో నేరుగా పోరాడే సత్తా తమకు లేదనే విషయం పాక్ సైనిక నాయకత్వానికి తెలుసు. ఇదే విషయాన్ని ఆ దేశ కోర్ కమాండర్ల సమావేశంలో పాక్ సైన్యాధిపతి ఆసిం మునీర్‌కు ఎయిర్ చీఫ్, నేవీ చీఫ్ వెల్లడించారు. తమ వద్ద సరైన ఆయుధ సామర్థ్యం లేదని భారత్‌ను ఎదుర్కొనే స్థితిలో పాక్ లేదని ఖరాఖండీగా చెప్పినట్లు తెలుస్తోంది. ఒక వేళ నిజంగా యుద్ధం వస్తే తమ వద్ద ఉన్న ఆయుధాలతో భారత్‌ను ఏడు రోజులు మాత్రమే పాక్ ఆపగలదు. అలా అయితే మునుపెన్నడూ చూడని ఘోర పరాభవాన్ని పాక్ చవిచూడనుంది.

### తుప్పు పట్టిన ఆయుధాలు

ప్రస్తుతం పాక్ వద్ద ఉన్న ఆయుధాల్లో సగం పనిచేసే స్థితిలో లేవు. వారి వద్ద ఉన్న యుద్ధ విమానాల్లో ప్రధానమైన ఎఫ్?-16 ఫైటర్‌జెట్లలో 55 శాతం పనిచేయడం లేదని ఆ దేశ ఎయిర్ మార్షల్ ఇటీవల జరిగిన కోర్ కమాండర్ల సమావేశంలో స్పష్టం చేశారు. ప్రస్తుతం అమెరికా ఇచ్చిన 400 మిలియన్ల డాలర్ల ప్యాకేజీతో వాటిని అప్‌గ్రేడ్ చేస్తున్నారు. అటు పాక్ రాడార్ వ్యవస్థ సరిగ్గా పనిచేయడం లేదు. పాక్‌కు ఉన్న 160 జేఎఫ్? థండర్ జెట్స్‌లో సగం పనిచేయడం లేదు. ఏఈఎస్?ఏ రాడార్లలో చాలా వరకు పనిచేయడం లేదు. వాటి రేంజ్ కేవలం వంద నుంచి 110 కిలోమీటర్లు మాత్రమే ఉంది. అటు పాకిస్థాన్ వద్ద ఉన్న హెచ్?క్యూ-9పీ హై ఆల్టిట్యూడ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ క్షిపణి ఉన్నా దాని సామర్థ్యం భారత్ వద్ద ఉన్న ఎస్?-400 కంటే తక్కువే. అటు పాక్ నౌకదళం కూడా ఆందోళన చెందుతోంది. వారి వద్ద ఉన్న 80 శాతం సబ్ మెరైన్‌లు పనిచేయడం లేదు. పాక్ వద్ద మొత్తం 8 ఉంటే, అందులో 5 అగోస్టా క్లాస్ జలాంతర్గాములు, 3 మిడ్జెట్ జలాంతర్గామిలు ఉన్నాయి. ప్రస్తుతం వాటిల్లో రెండు అగోస్టా క్లాస్ సబ్‌మెరైన్‌లు మాత్రమే పనిచేస్తున్నాయి. మరోవైపు పాక్‌కు సరిపడా ఇంధనం కూడా లేదు. యుద్ధం మొదలైతే కేవలం ఐదు రోజులకు సరిపడా ఇంధనం మాత్రమే వారి వద్ద ఉంది.

### చైనా, అమెరికా దయాదాక్షిణ్యాలతో

స్వదేశీయంగా తయారుచేసుకున్న ఆయుధ సంపద లేకపోవడం పాక్‌కు ప్రతికూలాంశంగా మారింది. ఆయుధ సామాగ్రిలో చైనా నుంచి 45 శాతం, అమెరికా నుంచి 20 శాతం పాక్ దిగుమతి చేసుకుంది. వైమానిక రంగంలో 35 నుంచి 45 శాతం ఫ్రాన్స్ నుంచి పాక్ దిగుమతి చేసుకుంది. గత నాలుగు, ఐదేళ్లుగా తుర్కియే వారికి ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. అంతేకాదు పాక్‌కు ఉన్న ఆయుధ సంపదలో 55 శాతం పాతకాలానికి చెందినవే ఉన్నాయి. భారత్‌తో యుద్ధం మొదలైతే పాకిస్థాన్ వద్ద శతఘ్ని గుండ్లు కేవలం నాలుగు రోజుల్లో ఖాళీ అయిపోతాయని ఓ ఆంగ్ల వార్త సంస్థ కథనంలో పేర్కొంది. ఆ దేశం వద్ద ప్రస్తుతం అతి తక్కువ స్థాయిలో వీటి నిల్వలు ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సైనిక ఘర్షణల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఈ గుండ్లకు డిమాండ్ పెరగడంతో పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు వీటిని ఉత్పత్తి చేయడానికి నానా అవస్థలు పడుతున్నాయి. ఇటీవల కాలంలో పాక్ యుద్ధ రిజర్వులు చాలా వరకు ఉక్రెయిన్‌కు విక్రయించడంతో దాయాది వద్ద నిల్వలు పడిపోయాయి. ప్రస్తుతం ఉన్నవి కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని ఓ నివేదిక వెల్లడించినట్లు తెలుస్తోంది.

### భారత్ బలాబలాలు ఇవే!

భారత్‌కు ఇజ్రాయెల్ లాగా ఐరెన్ డోమ్ లేకపోవచ్చు గానీ, పటిష్ఠమైన గగనతల రక్షణ వ్యవస్థ ఉంది. ఒక వేళ యుద్ధంలో పాక్ తన ఎఫ్-16 యుద్ధవిమానాలను రంగంలోకి దించినా వాటికి సమాధానంగా భారత్ వద్ద రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఎస్-400 క్షిపణులు ఉన్నాయి. 400 కిలోమీటర్ల దూరం నుంచి కూడా ప్రత్యర్థుల ఫైటర్ జెట్స్, రాకెట్లు, మానవ రహిత విమానాలను కూల్చేసే సామర్థ్యం వీటి సొంతం. రష్యా ,ఉక్రెయిన్ యుద్ధంలో ఎఫ్-16 యుద్ధవిమానాలను ఎస్-400 క్షిపణులు ధ్వంసం చేశాయి. ఇప్పుడివే పాక్ సైనిక నాయకత్వంలో గుబులు పుట్టిస్తున్నాయి. అందుకే ఎఫ్-16 యుద్ధ విమానాలను భారత్ సరిహద్దుల నుంచి ఎస్-400 క్షిపణి పరిధికి దూరంగా గ్వాదర్‌లోని ఎయిర్ ఫీల్డ్‌కి పాకిస్తాన్ తరలించింది. అలాగే రఫేల్ యుద్ధవిమానాలతో సహా బ్రహ్మోస్, సుఖోయ్ వంటి అత్యాధునిక ఆయుధ సంపద భారత్ సొంతం. భారత్ రఫేల్‌పై చేసిన ఖర్చు పాక్ ఒక ఏడాది బడ్జెట్‌తో సమానంగా ఉంది. ఇప్పటికే విదేశీ మారక ద్రవ్యం లేక పాకిస్తాన్ అల్లాడిపోతోంది. ఐఎంఎఫ్ ఇచ్చే సహాయ ప్యాకేజీపైనే ఆధారపడుతోంది. యుద్ధమంటూ మొదలైతే ఆ ఖర్చు భారీగా ఉంటుంది. దాన్ని భరించే స్థితిలో పాకిస్తాన్ లేదు. మరోవైపు అణుబాంబులు వేస్తామని పాకిస్తాన్ బెదిరింపులకు దిగుతున్నా, భారత్ వద్ద అంతకంటే బలమైన అణ్వాస్త్రాలు ఉన్నాయనే సంగతి ఆ దేశం గుర్తుంచుకోవాలని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. భారత్ ప్రతీకార దాడులు చేస్తే ప్రపంచ మ్యాప్‌లో పాకిస్తాన్ కనిపించదని వారంటున్నారు.

# విజయం సాధించిన కోల్‌కతా నైట్ రైడర్స్



**టీ మీడియా,మే 4,హైదరాబాద్:**
ఐపీఎల్‌లో భాగంగా ఆదివారం జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్‌రైడర్స్ ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. 207 పరుగుల లక్ష్యంతో దిగిన రాజస్థాన్ రాయల్స్ మొదట్లో బాగానే ఆడినప్పటికి, చివరికి వచ్చేసరికి చేతులు ఎత్తేసింది. దీనితో రియాన్ పరాగ్ (95) పోరాడినప్ప టికీ రాజస్థాన్ రాయల్స్‌కు ఓటమి తప్పలేదు. ఆండ్రీ రస్సెల్ మెరుపులు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆండ్రీ రస్సెల్ (57లిబీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ,44బీ 31 5 ఫోర్లు, రెహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌లు, అజింక్య రహానె 30బీ 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు కూడా పరుగుల వరద పారించారు. చివర్లో రింకు సింగ్ (19లిబీ 6 బంతుల్లో అదరగొట్టాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యుధ్విర్ సింగ్, మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ చెప్పున పడగొట్టారు.కేకేఆర్?కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ సునీల్ నరైన్ (11బీ 9 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్)ను యుధ్విర్ సింగ్ ఔట్ చేశాడు. తర్వాత వచ్చిన గుర్బాజ్, రహానెలు నిలకడగా ఆడారు. గుర్భాజ్‌ను తీక్షణ ఔట్? చేయడంతో 7.3 ఓవర్ 56 పరుగుల భాగస్వామ్యా నికి తెరపడింది. దీనితో రహానె, రఘువంశీ రిస్కీ షాట్ల జోలికి వెళ్లకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. చివరికి రహానెను పరాగ్ పెవిలియన్‌కు పంపాడు దీంతో 14 ఓవర్లకు కోల్‌కతా 111/3తో నిలిచి తక్కువ స్కోరుకే పరిమితమయ్యే లా కనిపించింది. కానీ ఇక్కడే ఆట కీలక మలుపు తిరిగింది. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన రస్సెల్ ఒక్కసారిగా దూకుడు పెంచాడు. ఆకాశ్ మధ్వాల్ బౌలింగ్‌లో వరుస గా 4, 6, 4 బాదేశాడు. ఆర్చర్ వేసిన తర్వాతి ఓవర్‌లో సిక్స్, ఫోర్ కొట్టాడు. తీక్షణ వేసిన 18వ ఓవర్‌లో రస్సెల్ హ్యాట్రిక్ సిక్స్‌లు కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అయితే రఘువంశీని ఆర్చర్ వెనక్కి పంపగా, ఆ ఓవర్‌లోనే రస్సెల్ సిక్స్ బాది ఈ సీజన్‌లో తొలి హాఫ్ సెంచరీ 22 బంతుల్లో నమోదు చేశాడు. ఆకాశ్ వేసిన చివరి ఓవర్‌లో రింకు వరుసగా 4, 6, 6 కొట్టాడు.

# ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం



**టీ మీడియా,మే 4,మేడ్చల్:**
మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పో యారు.మరో నలుగురు తీవ్రంగా గాయపడట్టు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పరిధిలోని ఓఆర్ఆర్ పై బీదర్ నుంచి హైదరా బాద్ వస్తున్న కారు.. ఓ భారీ కంటైనర్ ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు సీట్లో కూర్చున్న యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా..వెనుక సీట్లో కూర్చున్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయ పడిన వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన వారిలో మరొకరి పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు వైద్యుల సమాచారం. అయితే ఈ ఘటనలో మరణించిన ఇద్దరు.. హైదరాబాద్ లోని మేడి పల్లికి చెందిన యశ్వంత్, బోడుప్పల్ కు చెందిన చార్లెస్ గా పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు.

# ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ

## -పలు శుభకార్యాలకు హాజరు , ఆత్మీయ పలకరింపు





**టి మీడియా, మే 4, ఖమ్మం:** జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలసి పలు శుభకార్యాలకు హాజరు కావడం తో పాటుగా పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లో జరిగిన మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారి టనిష్ ను ఆశీర్వదించారు అలానే ఖమ్మం నగరం లో ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కిలారి రాంబాబు, కనకమేడల సత్యనారాయణ మనవడు, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ ల కుమారుడు కిలారి వేద విక్షిత్ పంచకట్టు వేడుకకు ఎంఎల్సీ తాతా మధుసూదన్ తో కలసి హాజరై చిన్నారి వేద విక్షిత్ ను ఆశీర్వదించారు అనంతరం గొల్లగూడెం రోడ్డు హనుమాన్ నగర్ లో వనమా రమాదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు అలానే ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు రావెల రాఘవయ్య నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో ఆయన చేసిన సేవలను నామ గుర్తు చేసుకున్నారు. అక్కడ నుండి నెహ్రూ నగర్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ రత్నం నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను కేవీ రత్నం పూలమాల, శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తాళ్లూరి జీవన్ కుమార్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కమల, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, స్వామి, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, ముదిగొండ మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి, పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్,తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారూక్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ ను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి

**టీ మీడియా,మే 4,రఘునాథ పాలెం:** జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు తండ్రి పిచ్చయ్య ఇటీవల మరణించగా.. వారి స్వగ్రామం వీ.వెంకటాయపాలెం గ్రామానికి వెళ్లి.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ, కిలారు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా.

## -ఎంపీ. ఆర్.ఆర్.ఆర్.



**టీ మీడియా,మే 4,ఖమ్మం :** గత రెండున్నరేళ్లుగా పాలేరు నియోజకవర్గ పరిధిలో పాపటపల్లి నుంచి జాన్ పహాడ్ వరకు, పాపటపల్లి నుంచి గద్వాల్ వెళ్ళే రైల్వే లైన్లు పాలేరు నియోజకవర్గంలో మార్కింగ్ చేసినందున 4 మండలాల ప్రజలు చాలా ఆందోళనకు గురైన విషయం విధితమే. ఖమ్మం ఎంపీ రామ సాయం రఘురామిరెడ్డి చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనతో కేంద్ర రైల్వే మంత్రితో పార్లమెంట్ లో మాట్లాడి రైల్వే లైన్ కు చెందిన ఎలైన్ మెంట్ ను మార్చాలని కోరడం జగిందని ఖమ్మం ఎంపీ రామ సహాయము రఘురాంరెడ్డి అన్నారు.. ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో రైల్వే లైనుకు చెందిన బాధిత రైతులతో ఆయన కాసేపు ముచ్చటించారు.. ఈసందర్భంగా పలు అంశాలను సయ్యద్ సాదిక్ అలి... ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా... రైల్వే లైన్ రీ సర్వే అలైన్మెంట్ అంశాలను పార్లమెంటులో రైల్వే మంత్రికి విన్నవించడం జరిగిందని త్వరలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు..ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ని కలిసిన వారిలో రైతులు ఉప్పల్ రావు, లెనిన్, యుగంధర్, పట్టాభి , పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు